ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 303

ప్రతి అక్షరం ప్రజల కోసం..


తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 06, మే 2025


# కరీంనగర్‌లో స్వల్పంగా భూకంపం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్‌లో సోమవారం రాత్రి స్వల్పంగా భూమి కంపించింది. కొన్నిచోట్ల జనం ఇళ్ళ నుంచి బయటకు వచ్చారు. కరీంనగర్ తో పాటు జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. రాత్రి ఏడు గంటలు కావస్తుండగా కొన్ని సెకన్ల పాటు భూమి కంపించిందని చెబుతున్నారు. సిరిసిల్లలో స్థానికులు ఇళ్ళ నంచి బయటకు పరుగులు తీశారు. జగిత్యాల ప్రాంతంలోనూ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. నగరంలోని ఒకటి రెండు సార్లు భూమి కంపించిందని తెలుస్తోంది. కరీంనగర్ సమీపంలోని చింతకుంట వద్ద భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అయితే కొన్ని సెకన్లపాటే భూ కంపం ప్రభావం ఉండటంతో అంతటా ఈ అంశమే చర్చగా మారింది. రిక్టర్ స్కేల్‌పై 3.9గా నమోదైంది.





# పండుగలా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- అన్నదానం, పండ్ల పంపిణీ
- కేకులు కట్ చేసి సంబరాలు
- ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- సుడా కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

2



సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. సుడా కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నరేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు డివిజన్లలో గ్రామాలలో కేకులు కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా డివిజన్లలో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ చౌరస్తా, మార్కెట్ రోడ్ వెంకటేశ్వర టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. హౌజింగ్ బోర్డ్ కాలనీ అనాథ ఆశ్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంఛార్జి వాడె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ కోమటిరెడ్డికి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చౌరస్తాలో జిల్లా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజొద్దీన్, కీర్తి కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, నాయకులు అబ్దుల్ భారీ, తదితర నేతలు నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

# కాంట్రాక్టర్లకు త్వరలోనే న్యాయం



3

రాష్ట్రంలో చిన్న చిన్న పనులు చేపట్టి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లకు త్వరలోనే న్యాయం జరిగేలా చూస్తానని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. మూడు రోజుల్లోగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఆరు వేల మంది కాంట్రాక్టర్లకు మేలు జరిగేలా తనవంతు చొరవ తీసుకుంటానని అభయమిచ్చారు. రాష్ట్ర సివిల్ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రతినిధులు దర్శనాల శంకరయ్య, కొప్పుల అజయ్ తదితరులు పీసీసీ చీఫ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో తామందరరం నష్టపోయామని.. కాంగ్రెస్ పార్టీ అభిమానులుగా పార్టీ కోసం పని చేశామన్నారు.

# కాంగ్రెస్ పోస్టులకు భలే డిమాండ్

4

- పదవుల కోసం భారీగా దరఖాస్తులు
- పోటాపోటీగా నామినేషన్ల సమర్పణ
- కరీంనగర్‌లో 251 మంది కాంగ్రెస్ నేతల దరఖాస్తు
- వడబోయనున్న పరిశీలకులు



కరీంనగర్ ముద్దుబిడ్డ, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్‌లోని నివాసం ఎమ్మెస్సార్ భవన్‌లో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. టీ కార్యక్రమంలో మహమ్మద్ అమీర్, అబ్దుల్ రహమాన్, సిరిపురం నాగరాజు, గఫార్, రాజ్ కోటి, లావణ్య, చందు తదితరులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయలను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం సమర్పించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ కు పోస్ట్ , మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, సీఎం, గవర్నర్ కి వినతి పత్రంలో విన్నవించిన ప్రధాన అంశాలు ఏమిటంటే... పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఐఎస్ఐ, పాకిస్తాన్, ఇంటలిజెన్స్ ఏజెన్సీ, అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళిక బద్ధంగా జరిగిందనే సమాచారాన్ని తెలియజేశారు. మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, కటకం లోకేష్, వైద రామానుజం, బండ రమణారెడ్డి, లెక్కల వేణుగోపాల్, దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ, ప్రవీణ్, లడ్డు ముందడ, చిట్టిబాబు, పొన్నాల రాము, దేవి శెట్టి నవీన్, శ్రీకాంత్‌తోపాటు మహిళా నాయకురాలు మామిడి చైతన్య, బండారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.





# పండుగలా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **అన్నదానం, పండ్ల పంపిణీ**
- **కేకులు కట్ చేసి సంబరాలు**
- **ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**
- **సుడా కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. సుడా కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నరేందర్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు డివిజన్లలో గ్రామాలలో కేకులు కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా డివిజన్లలో కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ చౌరస్తా, మార్కెట్ రోడ్ వెంకటేశ్వర టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. హౌజింగ్ బోర్డ్ కాలనీ అనాథ ఆశ్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ ఇంఛార్జి వాడె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ కోమటిరెడ్డికి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చౌరస్తాలో జిల్లా మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షలు ఎండీ తాజొద్దీన్, కీర్తి కుమార్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ, నాయకులు అబ్దుల్ భారీ, తదితర నేతలు నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర టెంపుల్ వద్ద సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు.కాంగ్రెస్ నాయకులు వివేక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ అధికార ప్రతినిధి సర్దార్ ధన్నా సింగ్, కొరివి అరుణ్ కుమార్, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. నగరంలోని హౌజింగ్ బోర్డు కాలనీ వీర బ్రహ్మేంద్ర అనాథ ఆశ్రమంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘణంగా జరిగాయి. నగ రంలోని కరీముల్లాషా దర్గలో మైనార్టీ నాయకులు ప్రార్థన చేశారు.సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేంద ర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని దర్గాలో చాద ర్ కప్పి ప్రార్థనలు చేశారు. ఇందులో మసూమ్ ఖాన్, శహెన్న, షబానా మహమ్మద్, ఇమామ్, నదిమ్, హనీఫ్, జాఫర్ పాల్గొన్నారు. నగరంలోని 17వ డివిజన్ విద్యనగర్‌లో కొండగట్టు ఉత్సవ కమిటీ మెంబర్ వారాల నర్సింగం ఆధ్వర్యం లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, 24వ డివిజన్ అంబేద్కర్ నగర్, శివాజీ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు కుర్ర పోచయ్య, జీడీ రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు,కాగా.. మాతా, శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు నాయకులు, తంగెళ్ల కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో నాయకులు పాల్గొన్నారు. నగరంలోని సప్తగిరి కాలనీలో చెన్నాడి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వ ర్యంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు,సుడా ఛైర్మన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇందులో ఆ డివిజన్ నాయకులతో పాటు వాడె వెంకట్ రెడ్డి, ఇతర నాయకులున్నారు, నగరంలోని భగత్‌నగర్ భగత్‌సింగ్ విగ్రహం వద్ద నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి ధన్నా సింగ్ సరోజ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్ ఆర్‌ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో వెన్నం రజితారెడ్డి ఆధ్వర్యంలో, 22వ డివిజన్ సుభాష్‌నగర్ ముల్కల కవిత ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. నగరంలోని నాకా చౌరస్తాలో కాంగ్రెస్ మైనార్టీ ఆధ్వర్యంలో సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. భారీ గజమాలతో నరేందర్ రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డివిజన్లలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజుద్దీన్,జీడీ రమేష్,చెర్ల పద్మ,గుండటి శ్రీనివాస్ రెడ్డి,మూల జైపాల్, లేకయ్, అనిల్ కుమార్, ఊరడి లత,షైనషా, మాసూమ్ ఖాన్, ఖమృద్దీన్, మేరాజ్, ఆశ్రఫ్, భారీ, బషీర్, ఖలీల్, జాఫర్, రాజ్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.





## అన్నప్రసాదం వితర

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా డిస్ట్రిక్ట్ 320జి ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అన్నప్రసాద వితరణ చేశారు. 2 నెలలుగా మరొక వాహనం ద్వారా నగరంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్న 120 మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ వారు అన్నప్రసదాన్ని అందిస్తున్నారు. లయన్ సభ్యుల పుట్టినరోజు, పెళ్లిరోజు పండుగలను ఇక్కడ ఉన్న విద్యార్థులతో జరుపుకోవడం జరుగుతుంది. దీనిలో భాగంగా లయన్ మునిపల్లి ఫణిత అమిత్ బాబు ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులలో అన్నప్రాసదాన్ని అందించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఫణిత, అమిత్ బాబు, మునిపల్లి, లయన్ శివకాంత్, తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్లకు త్వరలోనే న్యాయం

- మూడు రోజుల్లోగా సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తా
- కాంట్రాక్టర్లకు పీసీసీ చీఫ్ మహేష్ హామీ

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

రాష్ట్రంలో చిన్న చిన్న పనులు చేపట్టి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లకు త్వరలోనే న్యాయం జరిగేలా చూస్తానని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. మూడు రోజుల్లోగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఆరు వేల మంది కాంట్రాక్టర్లకు మేలు జరిగేలా తనవంతు చొరవ తీసుకుంటానని అభయమిచ్చారు. రాష్ట్ర సివిల్ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రతినిధులు దర్శనాల శంకరయ్య, కొప్పుల అజయ్ తదితరులు పీసీసీ చీఫ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో తామందరరం నష్టపోయామని.. కాంగ్రెస్ పార్టీ అభిమానులుగా పార్టీ కోసం పని చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు వేల మంది కాంట్రాక్టర్లు చిన్న చిన్న పనులు వివిధ శాఖల్లో చేపడుతున్నారని.. వీరి మీద వేల మంది కార్మికుల కుటుంబాలు ఆధారపడి



ఉన్నాయన్నారు. రెండు సంవత్సరాలుగా ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీని కలువడం జరిగిందన్నారు. త్వరగా ఇస్తామంటున్నా రిలీజ్ చేయడం లేదని తెలిపారు. చిన్న చిన్న పనులను చేసే కాంట్రాక్టర్లను ఇబ్బందికి గురి చేయడం వల్ల రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేయాల్సి వచ్చిందన్నారు. తమకు ఆర్ అండ్ బీ, పీఆర్, మున్సిపల్, ఐబీ, ఎస్ డబ్ల్యూ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల్లో చేసిన పనులకు గాను 505 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. పెద్ద కంట్రాక్టర్లకు చెల్లిస్తున్న బిల్లులలో ఏ ఒక్కటి ఆపినా ఆరు వేల మంది కాంట్రాక్టర్ల సమస్య పరిష్కారం అవుతుందని వారు పీసీసీ చీఫ్ కు వివరించారు. గత ప్రభుత్వంలో పడిన బాధలను భరించలేకనే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నామని.. ఇప్పుడు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొనాల్సి రావడం దారుణమని వారు వాపోయారు. వెంటనే సీఎం, ఫైనాన్స్ మినిష్టర్ తో మాట్లాడి తమకు తగు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. పీసీసీ చీఫ్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ఇందుకు కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# కారల్ మార్క్స్ జయంతి




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల ముకుంద రెడ్డి  ఎడ్ల రమేష్ మాట్లాడుతూ%శ్రీ% సోషలిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్టు ప్రణాళిక రూపకర్త, పెట్టుబడి గ్రంథం ద్వారా అదనపు విలువ సిద్ధాంతాన్ని, కార్మికవర్గ శ్రమ దోపిడిని శాస్త్రీయంగా కార్మికవర్గం ముందుంచి, సమాజ మార్పుకు కార్మికవర్గమే నాయకత్వం వహించాలని బోధించిన వారు కారల్ మార్క్స్ అని అన్నారు. భారతదేశంలో సోషలిజం స్థాపనే లక్ష్యంగా సిఐటియు పనిచేస్తుందని అన్నారు. పెట్టుబడిదారు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం సోషలిజం మాత్రమేనని దాన్ని సాధించవలసిన కర్తవ్యం కార్మికవర్గం పైనే ఉందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, ఉద్యోగుల, ప్రజల సమస్యలు గాలికి వదిలేసి దేశ, దేశాలు తిరుగుతూ మా దేశం రండి పెట్టుబడులు పెట్టండి అని ఊరేగుతున్నారు తప్ప, స్థానికంగా పరిశ్రమల అభివృద్ధికి, ఉపాధి కల్పన ద్వారా ప్రజలలో కొనుగోలు శక్తి పెరుగుదలకు చర్యలు చేపట్టడం లేదని అన్నారు. పైగా ఈజీ డూయింగ్ పేరుతోటి బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనేక రాయితీలు ఇస్తున్నారని, అప్రెంటిస్ విధానం ఎన్ని నెలలు అయినా కొనసాగించడానికి, పిఎఫ్, ఈఎస్ఐ లలో రాయితీలు,  ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి పేరుతో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.5 లక్షల కోట్ల రాయితీలు ఇస్తుందని అన్నారు. కానీ అసంఘటితరంగా కార్మికులకు ఒక సమగ్రమైన చట్టం తీసుకురావడం లేదన్నారు. అట్లాగే వివిధ కేంద్ర పథకాల్లో పనిచేస్తున్న కార్యకర్తలను వర్కర్లుగా గుర్తించాలని వారికి కనీస వేతనంతో పాటు కార్మిక చట్టాలను అమలు చేయాలని సిఐటియు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్రంలోని బిజెపి సర్కారులు కదలిక లేదన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు, హమాలి కార్మికులకు కూడా నిర్మాణరంగ కార్మికులకు అమలు చేస్తున్నటువంటి వెల్ఫేర్ స్కీం తీసుకురావాలని వారు చేస్తున్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదన్నారు. కార్మిక చట్టాలు, హక్కులు రక్షణ కోసం 2025 మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శ్రీలత, నాయకులు శారద, రాజమణి, రజిత, జయలక్ష్మి, రోజా, లక్ష్మి, ప్రియాంక, సరిత తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నగరపాలక సంస్థ ద్వారా 12వ తేదీ నుండి నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేస్కోవాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నగరంలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే గొప్ప ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, క్రీడా శాక సహాకారంతో ఉచిత వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. 16 క్రీడా అంశాలను ఎంపిక చేశామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకే అంబేద్కర్ స్టేడియంలో కోచ్ల ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## ప్లాస్టిక్ నివారణపై షాపులపై దాడులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై నగరపాలక సంస్థ ఎన్ఫోర్స్మెంట్ బృంధం వివిధ వ్యాపార షాపులపై దాడులు చేసింది. కరీంనగర్ నగరంలో సోమవారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ను నివారించేందుకు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామి ఆధ్వర్యంలో బృందాలు రంగంలోకి దిగాయి. నగరంలోని టవర్ సర్కిల్లో పలు వ్యాపార దుకాణాలపై దాడి చేసి తనిఖీలు చేశారు. ప్రధానంగా 6 షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లభ్యం అవడంతో దాదాపు 100 కి.ల ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేసి స్వాధీనం చేశారు. మొత్తం ఆరు దుకాణాలకు ప్లాస్టిక్ను వాడినందుకు నగరపాలక సంస్థ నియమ నిబంధనల ప్రకారం జరిమాన విధించారు. మెత్తం 24,000 జరిమానా విధించి నగరపాలక సంస్థకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఎస్సైలు వెంకన్న, శ్రీనివాస్, నర్సోత్తమ్, శ్రీధర్, డీఆర్ఎప్ మల్లేషం, మెప్మా సీవో తిరుపతి, జవానులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ నుండి డంపు యార్డును తరలించాలి




**సిపిఐ నగర కార్యదర్శి సురేందర్ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరంలోని బైపాస్ రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే అక్కడినుంచి తరలించాలని కోరుతూ సోమవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరానికి ఆనుకుని ఉన్న బైపాస్ రోడ్డులో డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల దాదాపు పది డివిజన్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డంపింగ్ యార్డ్ పొగ వల్ల వచ్చే కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. డంప్ యార్డ్ ను తరలిస్తామని చెప్పి గత కొన్ని రోజుల క్రితం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని సాక్షాత్తు తీసుకెళ్లి త్వరలోనే తరలిస్తామని చెప్పి చిలక పలుకులు పలికిన ఎంపీ బండి సంజయ్ నేటికీ డంపింగ్ యార్డ్ తరలింపుకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సైతం పలుమార్లు డంపింగ్ యార్డ్ ను సందర్శించి పొగలు రాకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మాటలు చెప్పాడు తప్ప చేతుల్లో ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లమ్మ, బావండ్ల పెల్లి  యుగంధర్, నగర కార్యవర్గ సభ్యులు సాంబరాజు, కూన రవి, రమేష్, చంచల మురళి, మాడిశెట్టి అరవింద్, అంజన్న, వెంకటేష్, సురేష్, కిరణ్, సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రజావాణి కార్యక్రమం లో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్స్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈనెల 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో ఆశ వర్కర్స్ భాగస్వాములు అవుతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏఓ ఖాదర్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఫిక్స్ వేతనం లేకుండా వ్యక్తి చాకిరీ చేయడం జరుగుతున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత ,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించినది. ఇప్పటివరకు ఆశా కార్యకర్తలు కార్మికులగా గుర్తించలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శారద,నాయకులు రాజమణి, రజిత,లత, లక్ష్మి సుజాత, సరిత, రోజా, సరోజన, భారతితదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పోస్టులకు భలే డిమాండ్

- పదవుల కోసం భారీగా దరఖాస్తులు
- పోటాపోటీగా నామినేషన్ల సమర్పణ
- కరీంనగర్‌లో 251 మంది కాంగ్రెస్ నేతల దరఖాస్తు
- వడబోయనున్న పరిశీలకులు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత సందడి ప్రారంభమైంది. అధికార పార్టీలో పదవుల కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. పార్టీ పదవి ఉంటే అటు ప్రజల్లో ఇటు అధికారుల్లో గౌరవం ఉంటుంది. పరపతి సైతం లభిస్తుంది దీనికి అంతటికి కాంగ్రెస్ పార్టీలో ఒక పదవి సంపాదించుకుంటే సముచితమైన స్థానం లభిస్తుందనే ఆలోచనతో నేతలు పదవులు దక్కించుకోవడానికి ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు నగర, బ్లాకు, గ్రామ కమిటీ అధ్యక్ష పదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. ఆదివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జరిగిన సమావేశ:లో ఆశావహులందరూ పదవుల కోసం పరిశీలకులకు దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలకులు వారి బయోడేటాను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతనే పదవులు కేటాయించడం జరుగుతుందని తెలుస్తోం ది. పార్టీలో ఎన్ని సంవత్సరా ల నుంచి పని చేస్తున్నారు పార్టీ అభివృద్ధి కోసం వారు ఏ విధంగా కృషి చేశారు.. గత ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై ఏ విధంగా స్పందించారు.. నాయకుల వ్యవహార శైలి పదవి అందిస్తే ఏ విధంగా పార్టీకి దోహదపడతారు.. వివిధ అంశాలను క్రోడీకరించే పనిలో పడ్డారు పరిశీలకులు. పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న వారికి సమర్థులైన వారికి పార్టీ అభివృద్ధి కృషి చేసే వారికి పదవులు లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నగరపాలక సంస్థతో పాటు రెండు మండలాలు, రెండు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల నియామవళి ప్రకారం పరిశీలకులు దరఖాస్తులు స్వీకరించారు. అలాగే 60 డివిజన్ల నుంచి అధ్యక్ష పదవి కోసం ఐదుగురు చొప్పున... గ్రామాలకు ముగ్గురు చొప్పున, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ఐదుగురు చొప్పున ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రెండు మండలాల అధ్యక్ష పదవి 30 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ కమిటీలకు 11 మంది దరఖాస్తు చేసుకోగా రెండు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 26 మంది దరఖాస్తు చేసుకోవడం విశేషం. నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం నలుగురు నేతలు దరఖాస్తు చేసుకున్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఒక మహిళ నేత దరఖాస్తు చేసుకున్నారు. కరీంనగరంలో 60 డివిజన్లలో అధ్యక్ష పదవి ఆశించే వారు 179 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం దరఖాస్తులు 251 మంది అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకోవడం రికార్డు. దరఖాస్తులను అందుకున్న పరిశీలకులు వాటిని వడపోసే పనిలో పడ్డారు. అన్ని అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతనే పార్టీ అభివృద్ధి కోసం కష్టపడేవారు.. ప్రజల్లో ఎక్కువగా తిరిగేవారు.. పార్టీ అభివృద్ధికి కృషి చేసే వారికి పదవులు దక్కే అవకాశం ఉంది.. దరఖాస్తు చేసుకున్న వారంతా ఇప్పటికే మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ డిసిసి అధ్యక్షుడు కర్రంపల్లి సత్యనారాయణ, ముఖ్య నేతలు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఎలాగైనా తమకు అధ్యక్ష పదవి ఇప్పించాలని వారిని కలిసి వేడుకుంటున్నారు. కొద్ది రోజుల్లో అధ్యక్ష పదవులను పరిశీలకులు అధిష్టానం అనుమతితో ప్రకటించే ఛాన్స్ ఉంది.

## గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి గ్రౌండింగ్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని శాఖల హెచ్ఓడిలు, ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రహరీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ వంటి మౌలిక అవసరాల నిర్మాణానికి పనులు మంజూరు చేశామని తెలిపారు. ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు ఇప్పటికీ గ్రౌండింగ్ వర్క్ పూర్తి కాలేదని అన్నారు. సంబంధిత శాఖల హెచ్ ఓ డి లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవతో ఎంపీడీవో, ఆర్డీవోల సమన్వయంతో ఈ నెల 31లోగా గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాస యోజన దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిన వెంటనే దరఖాస్తుదారుల వివరాలు బ్యాంకులకు పంపించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి విచారణ అధికారులు పకడ్బందీగా విచారించాలని అన్నారు. అనర్హులకు మంజూరైనట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.






## డంపు యార్డ్‌ను తక్షణం తొలగించండి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్లోని డంపు యార్డు ను తొలగించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ తొమ్మిదో డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 9వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ ప్రజలు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ కి డంపు యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కరీంనగర్ పట్టణంలోని మొత్తం చెత్తను ఇక్కడికి పంపిస్తూ ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ కు కేంద్ర బిందువుగా మార్చారని తెలిపారు. పట్టణంలోని అనేక డివిజన్లో జిమ్, వాకింగ్ ట్రాక్స్, ఆహ్లాదకరమైన పార్క్ లు ఏర్పాటు చేస్తే ఇక్కడి 9వ డివిజన్ ప్రాంతాన్ని మాత్రం పట్టణం లోని చెత్త కేంద్రంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని పేర్కొన్నారు. స్థానిక ప్రజల ప్రాణాలకు ముప్పుగా తయారై గుట్టలు గుట్టలుగా పేరుక పోయిన చెత్త ను తొలగించి, కోతి రాంపూర్ నుండి డంపింగ్ యార్డ్ ను తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే సమస్య పరిష్కారం కోసం డంప్ యార్డ్ బాధితుల సంఘం, కరీంనగర్ జేఏసీ పేరిట ఇకపై పోరాటాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

- అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు కేంద్రం సిద్ధం
- రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్రం సిద్ధం
- ఆ కాంట్రాక్టర్‌తో ఉన్న సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించుకోవాలి
- కోమటిరెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకోవాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హైదరాబాద్-కరీంనగర్ -మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వాన్నంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. క్వాలిటీ లేకుండా పనులు చేయడంవల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ చూపాలని సూచించారు. సోమవారం కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లో రూ.6100 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పలు రహదారులకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీలు వంశీ, నగేశ్ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగించేందుకు వేదిక వద్దకు రాగానే సభకు హాజరైన వేలాది మంది ప్రజలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వాగతం పలికారు. కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో మరిన్ని రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందు కోసం రావడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 6 వేల 100 కోట్ల రూపాయలతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన కార్యక్రమాలను జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన చేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ నుండి మంచిర్యాల రోడ్డు వరకు రాజీవ్ రహదారి నాగుపాములా ఉందేదని, క్వాలిటీ లేకుండా పనులు చేశారన్నారు. రహదారి బాగాలేదని, ఆ కాంట్రాక్టర్ తో మాట్లాడండి అని కోరారు. ఆ సమస్యను పరిష్కరిస్తే రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, గడ్కరీ కూడా హామీ ఇచ్చారన్నారు. వెంటనే ఈ విషయంలో కోమటిరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.

## మిట్ట మధ్యాహ్నం నీడ మాయం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఖగోళ అద్భుతం వల్ల సోమవారం నుండి ఈ నెల 14 వరకు మిట్ట మధ్యాహ్నం మనిషి నీడ రెండు నిమిషాల పాటు కనబడకుండా ఉంటుందని ఆస్ట్రాయిడ్స్ సెర్చ్ క్యాంపెయిన్ కన్వీనర్ శ్రీ బి. ఓదెల్ కుమార్ తెలిపారు. ఈ పరిమాణాన్ని జీరో షాడోగా వ్యవహరిస్తారని అన్నారు. సాధారణంగా నీడ మనిషికి ఏదో ఒక పక్క కనిపిస్తుందని సోమవారం నుండి 14 వరకు మాత్రం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో సూర్యకాంతి మన మీద లంబంగా పడి నీడ కనపడకుండా ఉంటుందని అతను వివరించారు. భూమి అక్షం 23.5 డిగ్రీలు వంపుగా ఉన్నందున సూర్యుడు చుట్టూ భ్రమణం చేసే సమయంలో సూర్యుని స్థానం ఉత్తర- దక్షిణ దిశలో మారుతూ ఉంటుంది. ఏటా రెండు సందర్భాలలో కర్కాటక, మకర రేఖల మధ్య ఉన్న ప్రదేశాల్లో మధ్యాహ్నం సమయంలో సూర్యకిరణాలు భూమిపై సంపూర్ణ లంబంగా పడతాయి. దీనివల్ల నిలువు వస్తువుల నీడ రెండు నిమిషాల వరకు పూర్తిగా మాయమవుతుందని ఓదెలు కుమార్ చెప్పారు. ఖగోళ శాస్త్ర వేత్తలు సూర్యుని కదలిక, స్థానాన్ని, అధ్యయనం చేసేందుకు జీరో షాడో ఎంతగానో ఉపకరిస్తుందని ఓదెల్ కుమార్ తెలిపారు.



## కొత్త సీఎస్‌ను కలిసిన కవ్వంపల్లి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె.రామకృష్ణారావును మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు అందించిన సేవలు అమోఘమని, 14 పర్యాయాలు రాష్ట్ర బడ్జెట్ రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. అంతే కాకుండా అటు బీఆర్ఎస్ పాలనలోను, ఇటు కాంగ్రెస్ పాలనలోను బడ్జెట్ రూపొందించి అరుదైన ఘనత సాధించారని ఆయన కొత్త సీఎస్ రామకృష్ణారావును ప్రశంసలతో ముంచెత్తారు.

**ఎమ్మెల్యే పరామర్శ**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గోదార రాకేష్ కుటుంబాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు గోదార తిరుపతి తనయుడు రాకేష్ గత ఏప్రిల్ 29వ తేదీన వాహనంపై కరీంనగర్ వైపు వెళ్తూ ఎన్టీఆర్ మార్గ్ కు సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడి రాకేష్ మరణించిన విషయం తెలిసిందే. గోదార తిరుపతిని ఆయన ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మొరపల్లి రమణారెడ్డి,మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రమేశ్, నోముల అనిల్ గౌడ్, గోదార రాజమల్లు, గోదార చరణ్ తదితరులు ఉన్నారు.



## మామిడి రైతులను ఆదుకోవాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి**


**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** అకాల వర్షాలకు మామిడి తోటల కాయలు నేలరాలి రైతంగం తీవ్రంగా నష్టపోయిందని, కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి తరలించాలని,బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం, గునుకులపల్లె, గాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మామిడి తోటలను, తడిసిన వరి ధాన్యాన్ని, మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత రైతులకు ధైర్యం చెప్పారు. పంట చేతికి వచ్చే సమయంలో మామిడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కొత్త శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మామిడి అంజయ్య పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎకరానికి 50వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, తాజా మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, సన్నీల్ల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్‌లు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, అన్నాడి నరసింహారెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు బోయిని రమేష్, కల్వాల సంపత్ రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, బండి అంజిరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి

**టిపిఏ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సైకాలజిస్టు సమాజంలో మెరుగైన సేవలు అందించుటకు ప్రభుత్వం రాష్ట్రంలో సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం అన్నారు. టిపిఏ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగరంలోని సోషల్ జస్టిస్ ఎంపవర్ మెంట్ మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఐ ఆర్ సి ఏ-ప్రకృతి రిహబిలిటేషన్ సెంటర్ లో రిటైర్డ్ ఆర్డిఓ బత్తుల రామదాసు తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకాలజిస్ట సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి మానసిక సమస్య అయినా పరిష్కారం చూపుటకు తమ సంస్థ చెందిన సైకాలజిస్టులు సిద్ధంగా ఉన్నా రని అన్నారు. ఉచిత సేవల కోసం తమను ఫోన్లో సంప్రదించాలని అన్నారు. ఏదైనా మానసిక సమస్య గాని మోటివేషన్ తరగతులు నిర్వహించుటకు 9959012366, 9704409449, 9849212661 సంప్రదించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఐ ఆర్ సి ఏ సైకాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ గాలిపల్లి విశ్రాంత ఆర్డిఓ బత్తుల రామదాస్ , విశాంత తహసిల్దార్ విశ్వముఖ చారి నేలకొండ కల్పన, మహేష్, తిరుమల, మమత, రాజశేఖర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు


గుండె సమస్యలతో బాధపడుతున్నారా
24 గంటల కార్డియాలజీ సేవలు మన కరీంనగర్ లో
ఛాతీ నొప్పి లేదా శ్వాస ఆడకపోవడం
అధిక రక్త పోటు
అధిక కొలెస్ట్రాల్
వికారం , అజీర్ణం & గుండెలో మంట
తల తిరుగున్నట్లు
గొంతు లేదా దవడ నొప్పి
HELPLINE
9985 104 108
కరీంనగర్
సివిల్ హాస్పిటల్ ప్రక్కన
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE